క్లుప్తంగా

వైఎస్సార్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



అద్దంకి మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వినతి పత్రం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అద్దంకి రూరల్: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంస్య విగ్రహ ఏర్పాటుకు స్థానిక భవాని సెంటర్‌లో స్థలం కేటాయించాలని పలువురు కోరారు. పట్టణ వైఎస్సార్ సీపీ నాయకుడు కాకాని రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎల్. ఎస్తేరమ్మ, కమిషనర్ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. వైస్ చైర్మన్ పద్మేష్, డీసీఎంఎస్ డైరెక్టర్ సోని, కౌన్సిలర్లు వి. నాగరాజు, జి. కోటేశ్వరరావు, జేసీఎస్ పట్టణ ఇన్‌చార్జి పి. చైతన్యకిషోర్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక నేడు

చీరాల టౌన్: ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులకు సంబంధించి శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నామని ఎంపీడీవో నేతాజీ బుధవారం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాలులో మధ్యాహ్నం నిర్వహించే ఈ ప్రజావేదిక కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, సామాజిక తనిఖీ బృందం ప్రతినిధులంతా తగిన సమాచారంతో హాజరు కావాలని సూచించారు.

పండ్ల తోటల సాగుకు చేయూత

బల్లికురవ: ప్రభుత్వం సన్నా చిన్నకారు, ఎస్టీ, ఎస్సీ రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లతోటల సాగుకు చేయూత ఇస్తున్నట్లు ఏపీవో బాలకృష్ణ నాయక్ తెలిపారు. 5 ఎకరాల్లోపు పొలం, బోరు, జాబ్ కార్డు కలిగిన రైతులు మామిడి, జామ నిమ్మ, దానిమ్మ, సీతాఫలం, మునగ, కొబ్బరి, డ్రాగన్ ఫ్రూట్, సపోట, ఆయిల్ పాం, బత్తాయి అల్లం నేరేడు, పంటల సాగుకు అర్హులైన రైతులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ద్విచక్ర వాహనం చోరీ

మార్టూరు: ఇంటి ముందు నిలిపి ఉంచిన ద్విచక్రవాహనం చోరీకి గురైన విషయమై మార్టూరు పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. స్థానిక ప్రభుత్వాసుపత్రి పక్కన నివాసం ఉండే ఐమాల శేఖర్ బాబు మంగళవారం రాత్రి తన హీరో డీలక్స్ బైకును పార్కు చేశాడు. బుధవారం ఉదయం బైకు కనిపించక పోవడంతో ఫిర్యాదు చేశాడు.

చందలూరి కవితకు బహుమతి

అద్దంకి: పట్టణానికి చెందిన రచయిత చందలూరి నారాయణరావు కవితకు సాహితీ స్రవంతి విశాఖ వారి నుంచి ఉత్తమ బహుమతి లభించింది. ఈ పోటీల్లో నారాయణరావు రచించిన చెట్టు అనే కవిత ఉత్తమంగా ఎంపికైంది. నారాయణరావును అన్నమనేని వెంకటరావు, గడేపల్లి దివాకరదత్తు, పీసీహెచ్ కోటయ్య, మిట్టా కామేశ్వర శర్మ, ఇలపావులూరి శేషతల్ప సాయి, ఆర్‌వీ రాఘవరావు, సాహితీవేత్తలు అభినందించారు.

వాసవీ క్లబ్ చేయూత



నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న వాసవిక్లబ్ సభ్యులు

అద్దంకి రూరల్: వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం విద్య, ప్రకృతి సేవలు నిర్వహించారు. స్థానిక రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, మొక్కలు పంపిణీ చేశారు. వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ వూటుకూరి ఉమా అన్నపూర్ణ, క్యాబినెట్ సెక్రటరీ గ్రంధి లక్ష్మీ నాగరాజ కుమారి, బైసాని వెంకల అనంత సుజాత పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయణం అధిక శ్రావణ మాసం విశాఖ నక్షత్రం నవమి తిథి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర బుధవారం తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం, మధ్యాహ్నం పంచ హారతులు నిర్వహిస్తారు. ప్రదోషకాలార్చన అనంతరం మూసివేస్తారు.

గాయపడిన వ్యక్తి మృతి

సంతమాగులూరు (అద్దంకి రూరల్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి (45) నరసరావుపేట వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై బుధవారం రాత్రి సంతమాగులూరు ఎస్సై శివకుమార్ కేసు నమోదు చేశారు. ఈనెల 16న నేషనల్ హైవే అంబులెన్స్ వినుకొండ వెళుతుండగా మండలంలోని ఏల్చూరు టోల్ ప్లాజా సమీపంలో రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తి గుంతలో పడి ఉన్నాడు. 108లో ఆ వ్యక్తిని నరసరావుపేట తరలించగా చికిత్స పొందుతూ చనిపోయినట్లు ఎస్సై తెలిపారు.



మార్టూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు



వేటపాలెం: అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



పంగులూరు బస్టాండ్ సెంటర్‌లో మానవహారంగా అధికారులు



కారంచేడులో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

గ్రీన్ బాపట్ల లక్ష్యం

- చీరాల, పర్చూరు, అద్దంకి నియోజక వర్గాల్లో భారీ ర్యాలీలు, మానవహారాలు
- మొక్కల పెంపకంపై అవగాహన

చినగంజాం: మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీఓ కత్తి స్వరూపరాణి అన్నారు. బుధవారం గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 2 లక్షల మొక్కలు నాటాలన్నారు. కస్తూర్బా బాలికా విద్యాలయం బాలికలతో కలిసి మండల కార్యాలయం నుంచి స్థానిక రైల్వే గేటు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈఓపీఆర్డీ ఇన్‌చార్జ్ ఎం. సూర్యనారాయణ, ఎంఈఓ ఎన్. కోటేశ్వరరావు, కేజీబీవీ ప్రత్యేకాధికారి సుమాంజలి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు, ఏపీఓ లక్ష్మీదేవి, ఎంపీఎం అంజిబాబు పాల్గొన్నారు.

ఇంకొల్లులో...

గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ ఆర్‌ఎం. రాజ్యలక్ష్మి, తహసీల్దార్ పాలపర్తి బ్రహ్మయ్య మాట్లాడుతూ మొక్కల నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈఓఆర్డీ ఏ. శ్రీనివాసరావు, ఏపీఎం టి. మోహనరావు, ఏపీఓ రేణుక, ఎంఈఓ రాఘవరావు, హౌసింగ్ ఏఈ శివరామకృష్ణ పాల్గొన్నారు.

మార్టూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, ఎంపీపీ భూక్యా శాంతిభాయి, ఎంపీడీఓ కె. కృష్ణకుమారి, హెచ్‌ఎం మేరీ, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు తన్నీరు శ్రీనివాసరావు, మీరావలి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి పాల్గొన్నారు.

బల్లికురవ: పర్యావరణ పరిరక్షణకు ముఖ్యమని బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ కన్వీనర్ చింతల పేరయ్య అన్నారు. బల్లికురవలో ర్యాలీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, తహసీల్దార్ కె. రవిబాబు, ఈవో ఆర్డీ డి. సుమతి, వ్యవసాధికారి ఎస్‌వీపీ కుమారి, ఏపీవో బాలకృష్ణనాయక్, ఏపీఎం బి.సురేంద్ర బాబు, సీడీపీవో డి. సుధ, మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, చింతల శ్రీనివాసరావు, షేక్ శ్రీనువలి, పి. చందు హాజరయ్యారు.

జె.పంగులూరు: మొక్కలను కాపాడుకుంటే మనల్ని మనం కాపాడుకున్నట్లే అని మండల ప్రత్యేక అధికారి, హౌసింగ్ పీడీ ప్రసాద్ అన్నారు. గ్రీన్ బాపట్ల కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఎంపీడీఓ రామాంజనేయులు, ఎంఈవోలు నాగభూషణం, వీరాంజనేయులు, హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్, ఏపీఎం జ్యోతి ప్రసాద్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



కొరిశపాడులో మానవహారాన్ని ఏర్పాటు చేసిన అధికారులు

కారంచేడు: గ్రామాల్లో వాతావరణ కాలుష్యం పెరగకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి, బాపట్ల జిల్లా సహకార శాఖ అధికారి కేవీ రామారావు అన్నారు. బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ డి. విజయలక్ష్మి, డీటీ సుశీల, ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, ఎంఈఓ సత్యన్నారాయణ, పరిపాలనాధికారి లక్ష్మీనారాయణ, ఏఓ సుధీర్‌భాబు, మధుసూదనరావు, ప్రదీప్‌కుమార్, ఐసీడీఎస్ హిమబిందు, అంజయ్య, జగదీశ్వరి పాల్గొన్నారు.

మేదరమెట్ల: ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటడం ద్వారా బాపట్ల జిల్లాను గ్రీన్‌గా చేయవచ్చని ఎంపీడీవో సురేష్‌బాబు అన్నారు. కొరిశపాడులో బుధవారం అవగాహన కల్పించారు. తహసీల్దార్ సుశీల, ఉపాధిహామీ, వెలుగు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



చినగంజాంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది



బల్లికురవలో గ్రీన్ బాపట్లపై మాట్లాడుతున్న పేరయ్య



ఇంకొల్లులో ర్యాలీ

వేటపాలెం: జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని ఎంజీఎన్‌ఆర్ ఈజీఎస్ ఏపీఓ సుధారాణి పిలుపునిచ్చారు. దేశాయిపేటలో గ్రీన్ బాపట్ల– జగనన్న పచ్చతోరణంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈఓఆర్డీ సజ్జా శ్రీలక్ష్మి, కార్యదర్శి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవల కోసం జగనన్న సురక్ష

కారంచేడు: రాష్ట్ర ప్రజలకు పారదర్శక పాలనతో పాటు వారికి అవసరమైన మరింత మెరుగైన సేవలందించేందుకే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు అన్నారు. బుధవారం కారంచేడు–3 సచివాలయ పరిధిలోని యార్లగడ్డ వారి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. ఏ ఒక్కరూ నిరాసతో ఉండకూడదని, అంతా సంతోషంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. 1865 మంది లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నామని ఎంపీడీఓ తెలిపారు. మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు, ఎంపీడీఓ డి. విజయలక్ష్మి, డీటీ పి. సుశీలాదేవి, ఎంఈఓ సత్యనారాయణ, ఏఓ కె. సుధీర్‌బాబు, ఏపీఎం మధుసూదనరావు, ఏపీఓ ప్రదీప్, అంజయ్య, విమోచన, జేసీఎస్ మండల అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది వలంటీర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కొడవలివారి పాలెంలో తహసీల్దారు ఎస్. వెంకటరత్నం అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో 1880 మంది లబ్ధిదారులకు 11 రకాల సర్టిఫికెట్లతో పాటు, కౌలురైతు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు, పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశామని తహసీల్దారు తెలిపారు. జగనన్న సురక్ష ప్రత్యేక అధికారి ఎస్. రామకృష్ణ, కొడవలివారిపాలెం, కేశవరప్పాడు గ్రామ సర్పంచ్‌లు కొడాలి మోహనకృష్ణ, వెలుగు ధనలక్ష్మి, ఈఓపీఆర్డీ ఆర్ రమేష్‌బాబు, జయప్రకాష్, రాంబాబు, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



జగనన్న సురక్షలో ప్రజలకు సూచనలందిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే సీఎం లక్ష్యం

చీరాల: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు రాష్ట్ర ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తు రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం 30, 29, 28 వార్డుల్లోని వార్డు సచివాలయాల్లో ఆయా వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు కె.అరుణ్, కీర్తి వెంకటరావు, బత్తుల అనీల్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బలరాం మాట్లాడుతూ పత్రాల మంజూరులో చీరాల మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. వెంకటేష్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలవడంతో పాటు అభివృద్ధిలో తమ మార్కును చూపుతామన్నారు. వార్డుల్లోని సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ జైసన్‌బాబు, కార్పొరేషన్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు టి.అనీల్, జి.స్వాతి, పి.సుబ్బయ్య, పార్టీ నాయకులు శ్రీనివాసరావు, రాఘవ, సుభాని, సురేష్, శివారెడ్డి, దుర్గారెడ్డి, రాంబాబు, శంకరరావు, విజయలక్ష్మి, పాల్గొన్నారు.



30 పత్రాలు అందిస్తున్న వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్



కొడవలివారిపాలెంలో అధికారులు, పాలకులు

అర్హులైన ప్రతి ఒక్కరికీ నివేశన స్థలం

- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి

వేటపాలెం: అర్హులైన ప్రతి ఒక్కరికీ నివేశన స్థలం, ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలోని వివేకానంద కాలనీ దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న లే అవుట్‌ను ఎమ్మెల్యే బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాల నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని అర్హులైన ప్రతి పేదవాడికీ నివేశన స్థలం ఇస్తామని తెలిపారు. ఇప్పటికే అనేక మందికి నివేశన స్థలంతో పాటు ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. త్వరలో నూతనంగా ఏర్పాటు చేసే లేఅవుట్‌లో ఇళ్ల పట్టాలు ఇస్తామని వివరించారు. మాజీ సర్పంచ్‌లు కట్టా గంగయ్య, లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతరావు, సాధు రాఘవ, కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు.



దేశాయిపేట వద్ద లే అవుట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి

వ్యవసాయ కళాశాలకు అభినందనలు

చీరాల టౌన్: సన్నకార రైతులు ఆకుకూరలు, కూరగాయలు, పూలు సాగు చేసే రైతుల సంక్షేమం కోసం బాపట్ల వ్యవసాయ కళాశాల పూనుకుంది. కావూరివారిపాలెం గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రకటించడం శుభపరిణామమని జిల్లా డిప్యూటీ వ్యవసాయ అధికారి విజయ నిర్మల అన్నారు. బుధవారం గ్రామంలో వేరుశనగ, ఆకుకూరలు, కూరగాయల, పూల మొక్కల సాగు పరిశీలించారు. వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కావూరివారిపాలెం సాగులో మెళకువలు అందించి అధిక దిగుబడులు సాధించి ఆర్థిక వృద్ధి చెందేలా తర్ఫీదు ఇస్తామన్నారు. గ్రామంలోని రైతులు వ్యవసాయ కళాశాల అండగా ఉండటంతో పాటు గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నామని ప్రకటించారు. ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, వ్యవసాయ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు, జిల్లా డిప్యూటీ ఏవో, ప్రొఫెసర్లు

చేనేత ఉద్యమనేత ప్రగడ కోటయ్య

చీరాల: చేనేత ఉద్యమనేత ప్రగడ కోటయ్య అని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ప్రగడ కోటయ్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోటయ్య విగ్రహానికి పూలమాలలు వేశారు. వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో చేనేత సమస్యలపై పోరాటం చేయడంతో పాటు చీరాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీరు అందించి రైతు బాంధవునిగా సేవలందించారన్నారు. ఎన్‌జీ రంగా శిష్యునిగా ఉంటూ.. మద్రాసు టెక్స్‌టైల్ కళాశాలలో శిక్షణ పొంది చేనేత సహకార రంగంలో ఉద్యోగంలో చేరి సహకార రంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ప్రకాశం పంతులు స్థాపించిన కృషీకార్ లోక్ పార్టీ ద్వారా శాసనసభ్యుడిగా అఖండ విజయం సాధించి సాధారణ ఎన్నికల్లో చీరాల శాసనసభ్యునిగా, శాసనమండలి సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గోలి స్వాతి, తోకల అనిల్, గోలి జగదీష్, కీర్తి వెంకట్రావు, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, గోలి గిరిధర్, గోలి రవి, దామర్ల శివయ్య, చుండూరు వాసు పాల్గొన్నారు.



ప్రగడ కోటయ్య విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం, నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్

ఆదర్శనేత ప్రగడ కోటయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

చీరాల: అందరూ గౌరవించుకోదగిన ఆదర్శ నేత ప్రగడ కోటయ్య అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత అన్నారు. ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రగడ కోటయ్య విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రగడ కోటయ్య చేనేతలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పనిచేశారన్నారు. అందరూ గర్వించదగిన నేత అన్నారు. మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు, చేనేత నాయకులు ఎ.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సముదాయాల సమావేశాలతో లాభం



కుంకలమర్రులో బోధిస్తున్న కాంప్లెక్స్ కార్యదర్శి



శిక్షణలో మాట్లాడుతున్న డిప్యూటీ ఈఓ శ్రీనివాసులు

కుంకలమర్రు (కారంచేడు): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యా ప్రమాణాలు, విద్యా లక్ష్యాలను సాధించేందుకే ప్రభుత్వం పాఠశాలల సముదాయాల సమావేశాలు నిర్వహిస్తోందని ఎంఈఓ–2 మొలబంటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కుంకలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడారు. నూతన విద్యా విధానానికి తగినట్లుగా మార్పులు జరుగుతున్నాయన్నారు. కాంప్లెక్స్‌లు క్రమం తప్పకుండా నిర్వహించడం వలన ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ప్రభూజీ, కాంప్లెక్స్ కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు, మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 50 శాతం మంది ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

మెళకువలతో ఉత్తమ బోధన

పర్చూరు (చినగంజాం): శిక్షణలో నేర్చుకున్న మెళకువలను ఉపాధ్యాయులు బోధించే సమయంలో చూపాలని పర్చూరు డిప్యూటీ ఈఓ ఆర్. శ్రీనివాసులు అన్నారు. బుధవారం నాగులపాలెం వైఆర్ హైస్కూల్‌లో శుక్రవారం శిక్షణ ఇచ్చారు. రిసోర్స్ పర్సన్లుగా సుబ్బారావు, పురుషోత్తం వ్యవహరించగా సమావేశం జరిగే తీరును ఎంఈఓ– 2 పి. వెంకటరామయ్య పర్యవేక్షించారు. ఎంఆర్ హైస్కూల్ హెచ్‌ఎం ఇ. రాజశేఖర్, ఉప్పుటూరు జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం జి. వసుంధరాదేవి పాల్గొన్నారు.

కౌలు రైతులందరికీ ధ్రువీకరణ పత్రాలు

వేటపాలెం: కౌలు రైతులందరికీ పంట సాగు ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని తహసీల్దార్ అశోక్‌వర్ధన్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం మాట్లాడారు. పొలం కౌలుకు చేసే వారికి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడానికి అంగీరిస్తామని తెలిపారు. ఏఓ ఐ కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ కౌలు కార్డులు తీసుకున్న రైతుల పంటలకు మాత్రమే ఇ–క్రాప్ నమోదు చేస్తామని తెలిపారు. వీఆర్‌ఓలు, వీఏఏలు, వీహెచ్‌ఏ, ఏఈఓలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ అశోక్‌వర్ధన్

పాఠశాలకు బోధనోపకరణాల అందజేత

అద్దంకి: పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి పట్టణంలోని లక్కరాజు రామయ్య ఎయిడెడ్ పాఠశాలకు బోధనోపకరణాలు, రూ. 5వేలు విలువ చేసే 10 కుర్చీలు అందజేశారు. రామయ్య మాట్లాడుతూ లక్కరాజు రామయ్య పంతులు పాఠశాల చరిత్ర కలిగిందన్నారు. బండారు రామారావుతో పాటు ఎందరో ప్రముఖులు ఇక్కడ అభ్యసించిన విషయాన్ని గుర్తు చేశారు. రోటరీ ప్రెసిడెంట్ చిన్ని మురళీ కృష్ణ, రోటరీ సభ్యులు, గాడేపల్లి దివాకర దత్తు, ఉబ్బా దేవపాలన పాల్గొన్నారు.



అందజేసిన బోధనోపకరణాలు

చీరాలకు పతకాల పంట

చీరాల టౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా పలు ధ్రువీకరణ పత్రాలు అందించి రాష్ట్రంలోనే చీరాల మండలం మొదటి స్థానంలో నిలిచిందని తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు తెలిపారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహోన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన సచివాలయాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని అందుకు నిదర్శనంగా రాష్ట్ర స్థాయిలో తోటవారిపాలెం 1 సచివాలయం రాష్ట్రంలోనే మొదటి స్థానం, కావూరివారిపాలెం సచివాలయం రాష్ట్రంలో మూడో స్థానంలో నిలిచిందన్నారు. మొదటి పది స్థానాల్లో చీరాల మండలంలోని తోటవారిపాలెం మొదటి స్థానం, కావూరివారిపాలెం మూడో స్థానం, వాడరేవు ఆరో స్థానంలో నిలవడం గర్వంగా ఉందన్నారు. తోటవారిపాలెం – సచివాలయం –1లో అత్యధికంగా 10,571 సర్వీసులు, కావూరివారిపాలెం 8486 సర్వీసులు, వాడరేవు సచివాలయం 6152 సర్వీసుల అందించామన్నారు. బాపట్ల జిల్లా పరిధిలో చీరాల మండలం జగనన్న సురక్ష పథకంలో 58,293 సర్వీసులు అందించి జిల్లాలో చీరాల రూరల్ మండలం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. గతనెల 24 నుంచి ప్రారంభించిన జగనన్న సురక్ష పథకంలో చీరాల రూరల్ మండలంలోని సచివాలయాల్లో నిమిషాల వ్యవధిలోనే ధ్రువీకరణ తదితర సేవలను సత్వరమే అందిస్తున్నామన్నారు. ఇదే విధంగా అంతా సమష్టిగా ప్రజాసేవలో ముందుండాలని తహసీల్దార్ సూచించారు. డీటీ సురేష్, ఆర్‌ఐలు శేఖర్, శంకర్, వీఆర్వోలు ఉన్నారు.